మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

4.4.2026 శనివారం Saturday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 344 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


## చెన్నైపై పంజాబ్ కింగ్స్ ఘన విజయం




సమస్య ఏదైనా జనం కోసం జనతా..

ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్




### భారత నౌకాదళ అమ్ముల పొదిలో

# మరో అస్త్రం

**అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం**

**విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది.

04



### మరో మూడు రోజులు

# పార్లమెంట్

**16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం**

**మహిళా రిజర్వేషన్, ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లులపై చర్చ**

04

# గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

**తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం**

**ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**



03

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.



### టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ

# అగ్రగామి

**ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం**

**చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ**

**ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్**



**జనతా న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

మిగతా 2 లో

### రెండో విడత రైతు భరోసాకు

## రంగం సిద్ధం

**పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం**

**నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం**

02

### స్కూల్ ఫీజుల నియంత్రణ

# చట్టం చేయాలి



**ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు**

**టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**

03



# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

**ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం**

**కెసిఆర్ లాగే అబద్ధాల ప్రచారం అందుకున్న రేవంత్**

**తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా**

**ఇది క్షమించరాని మహాపరాధం...ప్రజలను మోసం చేసే యత్నం**

**సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

03

# బీఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

**బీజేపీలో రాముడి రాజకీయం**

**ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది**

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్**

తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

వివరాలు 3 లో



### అమెరికా ఇరాన్ మధ్య

# వంతెనల యుద్ధం

**హార్ముజ్ను త్వరలోనే ఈజీగా తెరుస్తాం**

**ఇరాన్ లోని అతి పొడవైన బ్రిడ్జిని కూల్చేసిన అమెరికా**

**మరిన్ని కూలుస్తామని ట్రంప్ ప్రకటన**

**ఫైటర్లను కూల్చేసిన ఇరాన్**

04



# దొడ్డి కొమురయ్యకు కేసీఆర్ నివాళి



**హైదరాబాద్,ఏప్రిల్3 :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

# కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త

## కార్బైడ్ మామిడి పల్లను గుర్తించండి: సజ్జన్నార్

**హైదరాబాద్,ఏప్రిల్3 :** మామిడిపండ్ల సీజన్ ప్రారంభం అయ్యింది. నగరంలో నోరూరించే పళ్లు కనిపిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్ రసాయనాలతో కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జానార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సజ్జనార్ సూచించారు.

# మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

## దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్

**మంచిర్యాల,ఏప్రిల్3 :** జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తు?న్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# వరంగల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంపై ఏసీబీ

## ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల నుంచి అక్రమాలపై ఆరా

## తనిఖీల్లో అక్రమ లావాదేవీలు, లంచాలు గుర్తింపు

## భారీగా నగదు, నగలు, అనేక డాక్యుమెంట్లు స్వాధీనం

**వరంగల్,ఏప్రిల్3 :** వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, డాక్యుమెంట్లు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల నుంచి స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్-1 జమాలపురం రామనరసింహారావు, రిజిస్ట్రార్-2 దేవులూరి ఆనంద్ ఫోన్లను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. ఇద్దరు అధికారులు డాక్యుమెంట్ రైటర్లతో జరిపిన ఫోన్ పే పరిశీలించగా సుమారు రూ.42 లక్షలు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి 70 రిజిస్ట్రేషన్ కాని డాక్యుమెంట్లను పరిశీలించారు. అదే విధంగా ఇద్దరు ఇళ్ల నుంచి రూ.24.61 లక్షల నగదును, 819.500 గ్రాముల బంగారు ఆభరణాలను, 2.600 కిలో గ్రాముల వెండి ఆభరణాలను, రూ.30 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సబ్ రిజిస్టార్ల్ర అక్రమ లావాదేవీలు, అనధికారిక వ్యక్తులతో వారు సాగిస్తున్న చీకటి ఒప్పందాలు వెలుగులోకి వచ్చాయి. సబ్ రిజిస్టార్ల్రయిన జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. వీరిద్దరూ డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కేవలం ఈ అనధికారిక రైటర్లు పంపిన పత్రాలను మాత్రమే వీరిద్దరు ప్రాధాన్యత ఇచ్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తేలింది. కార్యాలయంలో పూర్తి కాని సుమారు 70 డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్టార్లు్ర, డాక్యుమెంట్ రైటర్ల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు వాట్సాప్ చాట్ ద్వారా బట్టబయలయ్యాయి. గత ఏడాది కాలంలోనే డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఈ ఇద్దరు అధికారులు సుమారు రూ. 42 లక్షలను లంచంగా తీసుకున్నట్లు ఏసీబీ ఆధారాలు సేకరించింది. కార్యాలయంలో సోదాల అనంతరం ఏసీబీ బృందాలు ఇద్దరి నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. వీరి ఇళ్లలో లక్షలాది రూపాయల నగదుతో పాటు భారీగా అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు కనుగొన్నారు. ఇక్కడ ఓ షాకింగ్ అంశం వెలుగులోకి వచ్చింది. ఓ అధికారి ఇంట్లో రిజిస్ట్రేషన్ చేయని 254 ప్రభుత్వ పత్రాలు లభించడం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన పత్రాలు అధికారుల ఇళ్లలో ఎందుకు ఉన్నాయనే కోణంలో ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ఇద్దరు అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు.

# టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

మొదటి పేజీ తరువాయి



మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంని అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను



ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

# గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

## ఎక్స్ వేదికగా స్వాగతించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్3 :** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

# రెండో విడత రైతు భరోసాకు రంగం సిద్ధం

## పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం

## నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్3 :** తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే.. ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.

# కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

## రేవంత్ రెడ్డి దిగిపోవాలని కోరుకుంటున్నారు

## మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,ఏప్రిల్ 3 :** కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం, పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే మార్పు రావాలనే పరిస్థితి వచ్చిందన్నారు. భాజపా, బీఆర్ఎస్ నాయకులకు తనపై ఉన్న అభిమానానికి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం.

ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శనివారం 4 ఏప్రిల్ 2026


# గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

## తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం

## ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు



**నారాయణపేట,ఏప్రిల్3 :** గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

### బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

బీసీలకు,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్లు మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గోర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు.

రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.



# స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

### ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు

### టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..ఎవరైనా వాడుకోవచ్చు

### జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఏప్రిల్3 :** రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్దాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

### ఆరు గ్యారెంటీలపై అబద్దాలతో మోసం

### కెసిఆర్ లాగే అబద్దాల ప్రచారం అందుకున్న రేవంత్

### తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా

### ఇది క్షమించరాని మహాపరాథం...ప్రజలను మోసం చేసే యత్నం

### సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్3 :** కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్దాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే

అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని అందరికీ తెలుసున్నారు. 2014కి ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా



ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయి. దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో మేము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు మెంత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది. పూర్తి నిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేసీఆర్ కుటుంబంపై కేసులు పెడతామన్నారు. జైలుకు పంపుతామని, రూ.లక్ష కోట్లు వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకూ ఒక్క కేసులోనూ చర్యలు తీసుకోలేదు. మరి ఆ ఆరోపణలు ఏమయ్యాయి?, దర్యాప్తు ఎక్కడికి పోయింది?. ఇప్పుడు తమ అసమర్థతను దాచుకోవడానికి బీజేపీపై నెపం వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీగా బాధ్యత కాంగ్రెస్‌దే. వేరే వాళ్లపై నెట్టడం కాదు, తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అమలు చేయాల్సిన ప్రజాస్వామ్య బాధ్యతా ఆ ప్రభుత్వానిదే' అని కిషన్ రెడ్డి తెలిపారు.

# సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

### నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి

### బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్

**హైదరాబాద్,ఏప్రిల్ 3 :** తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కాబట్టి, ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు. తెలంగాణ ప్రజలపై భారం మోపుతూ, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వాన్ని నడపడం సరికాదని హితవుపలికారు. నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

### బీజేపీలో రాముడి రాజకీయం

### ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది

### ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్

**మంచిర్యాల,ఏప్రిల్3 :** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా.... వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్టాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్.

# జూబ్లీహిల్స్‌లో ట్రాఫిక్ క్రమబద్దీకరణ

### నగర ప్రజలకు పోలీసులు సూచనలు

**హైదరాబాద్,ఏప్రిల్3 :** నగరవాసులకు ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన చేశారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ చేపట్టిన స్టీల్ ఫ్లై ఓల్గ÷వర్, అండర్‌పాస్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రాఫిక్ నియమాల్లో తాత్కాలిక మార్పులు చేయడం జరుగుతోందని హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డెవిస్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు (మొత్తం 3 గంటల పాటు) కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ - వే ట్రాఫిక్ నిబంధనలను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. భవిష్యత్‌లో శాశ్వతంగా అమలు చేయబోయే ట్రాఫిక్ మళ్లింపులపై పట్టు సాధించేందుకే ఈ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పంజాగుట్ట నుండి వచ్చే వాహనాలు మాదాపూర్‌కు వెళ్లేందుకు గాను రోడ్ నెంబర్-2 లో డైవర్షన్ తీసుకోవాలి. అటు నుంచి ఇందిరానగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్-5, రోడ్ నెంబర్-10 మీదుగా రోడ్ నెంబర్-45 కు చేరుకని మాదాపూర్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. మాదాపూర్ రోడ్ నెంబర్-45 నుంచి పంజాగుట్ట వైపు వచ్చే వాహనాలను జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ మీదుగా కేబీఆర్ పార్క్ ముందు నుంచి వన్ వేలో భాగంగా రోడ్డు నెంబర్-2 వైపునకు మళ్లించనున్నారు. రోడ్ నెంబర్ -10, 12 నుండి వచ్చే వాహనాలన్నీ అగ్రసేన్ మహారాజ్ జంక్షన్ నుంచి జర్నలిస్ట్ కాలనీ, బాలకృష్ణ ఇంటి ముందు నుంచి జూబ్లీ చెక్ పోస్ట్ మీదుగా కేబీఆర్ పార్కు చేరుకునే విధంగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. హైదరాబాద్ ప్రజలందరికీ హైదరాబాద్ ట్రాఫిక్ అడ్వైజరీలో భాగంగా తెలియజేస్తున్న సూచనలను పాటించి ప్రజలంతా సహకరించాలి కోరారు.



# పుదుచ్చేరిలో మోడీ భారీ రోడ్‌షో

## ఎన్‌డిఎ అభ్యర్థుల తరపున ప్రచారం

**పుదుచ్చేరి :** జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్‌డిఎకు మద్దతు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుదుచ్చేరిలో శుక్రవారంనాడు భారీ రోడ్‌షో నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి, పాండిచ్చేరి హోం మంత్రి ఎ.నమశ్శివాయం సైతం ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. అజంతా సిగ్నల్ పాయింట్, కామరాజ్ విగ్రహం-రాజా థియేటర్ సిగ్నల్ మధ్య సుమారు రెండు కిలోమీటర్ల మేర గంటసేపు రోడ్‌షో జరిగింది. సాంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాలు ముందుకు సాగగా, బీజేపీ కార్యకర్తలు, అల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌స్) కార్యకర్తలు పార్టీ జెండాలతో పెద్దఎత్తున పాల్గొన్నారు. దీనికి ముందు, పుదుచ్చేరి చేరుకున్న ప్రధానమంత్రికి బీజేపీ మద్దతుదారులు ఘనస్వాగతం పలికారు. 'జైశ్రీరామ్' 'భారత్ మాతా కీ జై' నినాదులు హోరెత్తించారు. ప్రధాన కాన్వాయ్‌పై పూలజల్లులు కురిపించారు. పుదుచ్చేరిలో ఎఐఎన్ఆర్సీ-బీజేపీ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు విస్తృత ప్రచారం సాగిస్తున్న తరుణంలో మోదీ రోడ్‌షోతో ప్రచారం మరింత ఊపందుకుంది. ఇటీవల పుదుచ్చేరి బీజేపీ కార్యకర్తలతో వర్చువల్ షోలోనూ మోదీ పాల్గొని వారిని మరింత ఉత్సాహపరిచారు. ఈ ఎన్నికల్లో సీట్ల పంపకాల్లో భాగంగా ఏఐఎన్ఆర్సీ 16 స్థానాల్లోనూ, బీజేపీ 10 స్థానాల్లోనూ పోటీ చేస్తున్నాయి. కూటమిలో ఇతర భాగస్వాములుగా ఉన్న అన్నాడీఎంకే, లాట్చియ జననాయగ కట్చి (ఎల్‌జేకే) చెరో రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

## ఎప్‌స్టీన్ వ్యవహారంలో సరిగా వ్యవహరించలేదన్న ఆరోపణ

**వాషింగ్టన్ :** యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలిపాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను అమెరికా న్యాయవ్యవస్థ డోజ్ జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు సృష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

## వారు ఇక్కడ నాలుగేసి పెళ్లిళ్లు చేసుకోకుండా అడ్డుకట్ట

## అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



**గువాహటి :** చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని గోల్‌పాడాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, తిరిగి తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గిరిజనాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సమగ్ర మ్యాప్ సిద్ధం చేశారని అమిత్‌షా తెలిపారు. దీనిని ముందుకు తీసుకువెళ్లి, సమర్థవంతంగా అమలు చేయాలంటే బీజేపీకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. మోదీ నాయకత్వంలో తొలిసారి గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు అయిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేదని, మోదీ వచ్చాక పరిస్థితి మారిందని, ద్రౌపది ముర్ము దేశానికి తొలి పౌరురాలు అయ్యారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. యూసీసీ నుంచి ఆదివాసీ ప్రాంతాలను మినహాయిస్తామని చెప్పారు. పొరుగున్న ఉన్న మేఘాలయాలో చొరబాటుదారులు ఇటీవల గరో హిల్స్ అటానమస్ జిల్లా కౌన్సిల్‌లో గిరిజన మహిళలను పెళ్లాడి రాజకీయ పలుకుబడిని సంపాదించే ప్రయత్నం చేశారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని అమిత్‌షా చెప్పారు. అస్సాంలో తమకు మరో ఐదేళ్లు అధికారం ఇస్తే యూజీసీని అమలు చేయడంతో పాటు చొరబాటుదారుల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అస్సాంలో శాంతిని బీజేపీ పునరుద్ధరించిందని, కాంగ్రెస్ తిరిగి వచ్చినా, కొన్ని సీట్లలో నెగ్గినా కూడా తిరిగి రాష్ట్రంలో అస్థిరత నెలకొంటుందని హెచ్చరించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# అమెరికా ఇరాన్ మధ్య వంతెనల యుద్ధం

**హోర్ముజ్ను త్వరలోనే ఈజీగా తెరుస్తాం**

**ఇరాన్‌లోని అతి పొడవైన బ్రిడ్జిని కూల్చేసిన అమెరికా**

**మరిన్ని కూలుస్తామని ట్రంప్ ప్రకటన**

**ఇరాన్ ప్రతీకార శపథం..**

**గల్ఫ్లో 8 మేజర్ బ్రిడ్జిలు టార్గెట్గా టెహ్రాన్ హిట్స్**


**అబుదాబిలో అతిపెద్ద గ్యాస్ ప్లాంట్ మీద..**

**దుబాయ్ ఒరాకిల్ డేటా సెంటర్పైనా..**

**కువైట్లో రిఫైనరీ మీద ఇరాన్ దాడులు**

**ఖరీదైన యూఎస్ రాడార్ ధ్వంసం**

**24 గంటల్లో 2 అమెరికన్ జెట్ ఫైటర్లను కూల్చేసిన ఇరాన్**



**వాషింగ్టన్/టెహ్రాన్:** కొంత సమయం ఇస్తే అమెరికా చేయడం హోర్ముజు సులభంగా తెరిచి, ఆయిల్ను స్వాధీనం చేసుకు ని, భారీగా లాభాలు గడించగలదని అధ్యక్షుడు ట్రంప్ శుక్రవా రం పేర్కొన్నారు. తాజాగా తన సొంత సోషల్ మీడియా వేది క ట్రూత్లో పోస్ట్ చేస్తూ, ఈ కీలకమైన ఎగుమతి మార్గం గుండా వెళ్లే చమురుపై అమెరికా నియంత్రణ సాధించడం ప్రపంచానికి ఒక వరదలాంటిందని అవుతుందని ఆయన పేర్కొన్నారు. మ-రోవైపు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సమీపంలో ఇటీవల నిర్మించిన బి1 వంతెన అమెరికా వైమానిక దాడిలో ధ్వంసమైంది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ ఇరాన్లో మిగిలి ఉన్న వాటిని ధ్వంసం చే అమెరికా ఇంకా ప్రారంభించలేదు. ముందు వంతెనలు, విద్యుత్ ప్లాంట్లను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. ఈ దాడిలో ఎనిమిది మరణించారు. మధ్యప్రాచ్యంలోనే అత్యం త ఎత్తయినదిగా వర్ణించబడు తున్న నిర్మాణంలో ఉన్న కరాజ్ బి1 వంతెనపై అమెరికా - ఇజ్రాయేల్లు సంయుక్తంగా దాడి చేశాయి. ఈ వంతెన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్డ్స్(ఐఆర్జీసీ)కు కీలకమైన లాజిస్టిక్స్ కారిడార్ గా పని చేసిం దని అమెరికా అధికారులు పేర్కొన్నారు. ఉత్పత్తి కేంద్రాలు, కార్యాచరణ యూనిట్ల మధ్య క్షిపణి వ్యవస్థలు, డ్రోన్ భాగాలను తరలించడానికి దీనిని ఉపయోగించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ బ్రిడ్జిపై దాడి చేయడం ద్వారా సరఫరా మార్గాలకు అంతరాయం కలిగించి, అధునాతన ఆయుధా లను మోహరించే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బకొట్టాలని అమెరికా నిర్ణయించుకుంది. చాలస్ హైవే గుండా టెహ్రాన్ను ఉత్తర ప్రాంతాలతో కలిపే కరాజ్ ఉత్తర బైపాస్కు కరాజ్ బి1 వంతెన కేంద్రంగా ఉండేది. సుమారు 1,050 మీటర్ల పొడవు, 136 మీటర్ల ఎత్తుతో దీనిని నిర్మించారు. టెహ్రాన్ను కాన్ని యన్ ప్రాంతానికి కలిపే కీలకమార్గం బ్రిడ్జి కూల్చివేతతో మూతపడింది.

### మరో ఎఫ్-35ను కూల్చాం: ఇరాన్

టెహ్రాన్: దేశంలోని మధ్య ప్రాంతాలపై రెండవ అమెరికా ఎఫ్ -35 యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు శుక్రవారం ఇరాన్ ప్రకటించింది. పైలట్ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని కూడా మెహర్ వార్తా సంస్థ తెలిపింది. పశ్చిమాసి యాలో ఇప్పటికే తన సైనిక బలగాల మోహరింపు ను అమెరికా పెంచుతున్న తరుణంలో శుక్రవారం టెహ్రాన్, ఇస్ఫహాన్ నగరాలలో పేలుళ్ల మధ్య, ఇరాన్ ఇజ్రాయేల్, కొన్ని గల్ఫ్ దేశాలపైకి క్షిపణులను ప్రయోగించింది. మధ్య ఇరాన్పై రెండవ అమెరికా ఐదవ తరం ఎఫ్-85 విమానాన్ని కొత్త ఐఆర్జీసి ఏరోస్పేస్ వాయు రక్షణ వ్యవస్థ కూల్చివేసింది. కూలిపోయినప్పుడు, నేలను తాకినప్పుడు భారీ పేలుడు సంభవించింది. పైలట్ బయటకు దూకి ఉండే అవకాశం లేదు అని ఖతమ్ ఆల్ అన్బియా ప్రధాన కార్యాలయ ప్రతినిధి తెలిపారు. గతంలో మార్చి 19న అమెరికాకు చెందిన అత్యంత విలువైన విమానాలలో ఒకటి, దాని ఐదవ తరం యుద్ధసామర్థ్యాలకు వెన్నెముక అయిన ఎఫ్-35 లైట్నింగ్ 2 విమానాన్ని కూల్చివేసిన ప్రపంచంలోనే మొదటి దేశంగా తాము నిలిచామని ఇరాన్ ప్రకటిం చింది. ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ తమ ఎక్స్ హ్యాం డిల్లో లో ఎఫ్-35 జెట్ వీడియోను పంచుకుంటూ, మాస్వదేశీ రక్షణ వ్యవస్థల ద్వారా మరోశత్రు ఎఫ్-35 కూల్చివేయబడింది. ఇరాన్ ఒక శక్తివంతమైన దేశం అనే శీర్షికను జత చేసింది. శుక్రవారం ఉదయం దక్షిణ ఇరాన్ అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ విమానాన్ని కూడా కూల్చివేసినట్లు మీడి యా పేర్కొంది. అయితే పైలట్ దూకి తప్పించుకు న్నాడని. అతడిని పట్టుకోవడానికి సహాయం చేయాలని పౌరులను కోరారు.

### గల్ఫ్ లో కొనసాగుతున్న టెహ్రాన్ దాడులు

గల్ఫ్ దేశాలలోని లక్ష్యాలపై ఇరాన్ దాడులు శుక్రవారం కూడా కొనసాగాయి. వీటిలో దుబాయిలోని ఒరాకిల్ డేటా. సెంటర్, కువైట్లో ప్రభుత్వ రిఫైనరీ, అబూదాబిలోని అతిపె ద్ద గ్యాప్ ప్లాంట్ ఉన్నాయి. దుబాయిలో ఉన్న అమెరికాకు చెందిన ఒరాకిల్ టెక్నాలజీ సంస్థ డేటా సెంటర్పై శుక్రవారం దాడి చేసినట్లు ఐఆర్జీసీ పేర్కొంది. అంతకు ముందు బుధ వారం బహ్రెయిన్లోని అమెజాన్ క్లౌడ్ కంప్యూటింగ్ సెంట ర్పై కూడా ఇరాన్ దాడి చేసింది. అయితే శుక్రవారం ఒరాకిల్ డేటా సెంటర్ దాడి జరిగిన వార్తలను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తోసిపుచ్చింది. అబుదాబిలోని హబ్షన్ గ్యాస్ ప్లాంట్పై ఇరాన్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్న ట్లు యూఏఈ వెల్లడించింది. శుక్రవారం ఇరాన్ ప్రయోగిం చిన 18 బాలిస్టిక్, నాలుగు క్రూయిజ్, 47 డ్రోన్లను కూల్చివేసినట్లు తెలిపింది. కువైట్లో ని మీనా అల్ అహ్మది చమురు శుద్ధి కర్మాగారంపై ఇరాన్ డ్రోన్లు దాడి చేయడంతో, ఆ ప్రాంగ ణంలో మంటలు చెలరేగాయి. ప్రభుత్వ రంగ సంస్థకువైట్ పె ట్రోలియం కార్పోరేషన్ ఈ దాడిని ధృవీకరించింది. మంట లను అదుపులోకి తీసుకురా వడానికి అగ్నిమాపక బృందా లను మోహరించినట్లు తెలిపింది. ఈ ఘటనలో ఎటువంటి గాయాలు కాలేదని పేర్కొంది.

### 8 వంతెనలను పేల్చివేస్తాం: ఇరాన్

మరోవైపు కరాజ్లోని బ్రిడ్జిపై అమెరికా -ఇజ్రాయేల్లు దా డి చేసిన నేపథ్యంలో మధ్యప్రాచ్యంలోని ఎనిమిది వంతె నలను జాబితాను ఇరాన్ విడుదల చేసింది. కువైట్లో ని షేక్ జాబెర్ అల్ అహ్మద్ అల్ సబా సముద్ర వంతెన, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లోని షేక్ జాయెద్ వంతెన, అల్ మఖ్త బ్రిడ్జి, షేక్ ఖలీఫా బ్రిడ్జి, సౌదీ అరేబియా, బహ్రెయిన్ కలిపే కింగ్ ఫహద్ కాజ్వే. అబ్ష్ వంతెన ఉన్నాయి.

# భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో అస్త్రం

## అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం

## విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**విశాఖపట్నం :** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు. 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు. ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబోరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

# మరో మూడు రోజులు పార్లమెంట్

## 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం

**న్యూఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయంతే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

# చెన్నైపై పంజాబ్ కింగ్స్ ఘన విజయం

## రాణించిన అయ్యర్, ప్రభ్‌సిమ్రన్

## మాత్రె మెరుపులు వృథా

చెన్నై : ఐపీఎల్‌లో నిరుటి రన్నరప్ పంజాబ్ కింగ్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. శుక్రవారం చిదంబరం స్టేడియంలో జరిగిన పోరులో పంజాబ్ 5 వికెట్ల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. చెన్నైని వారి సొంత ఇలాఖాలో మట్టికరిపించిన పంజాబ్ వరుసగా రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. చెన్నై నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (29 బంతుల్లో 50, 4ఫోర్లు, 3సిక్సలు) అర్ధసెంచరీకి తోడు ప్రభ్‌సిమ్రన్‌సింగ్(43), ప్రియాంశ్ ఆర్య (39), కనోలి (36) రాణించడంతో పంజాబ్ గెలుపు సులువైంది. హెన్రీ, కంబోజ్ రెండేసి వికెట్లు తీశారు. తొలుత కింగ్స్ ఆహ్వానం మేరకు ఫస్ట్ బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఆయుష్ మాత్రె (43 బంతుల్లో 73, 6 ఫోర్లు, 5 సిక్సలు) వీరవిహారానికి తోడు శివమ్ దూబె (27 బంతుల్లో 45 నాటౌట్, 5 ఫోర్లు, 1 సిక్స్), సర్ఫరాజ్ ఖాన్ (12 బంతుల్లో 32, 6 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడటంతో 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. విజయ్‌కుమార్(2/38) రాణించాడు.





### ఆయుష్ అదుర్స్

చెన్నై ఇన్నింగ్స్‌లో ఆయుష్ ఆటే హైలైట్. సీఎస్‌కే గంపెడాశలు పెట్టుకున్న సంజూ శాంసన్ (7) చెపాక్‌లోనూ నిరాశపరిచినా కెప్టెన్ రుతురాజ్ (28) అండతో మెరీనా తీరాన మాత్రె రెచ్చిపోయాడు. క్రీజులోకి వస్తూనే బార్ట్‌లెట్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో తన ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పిన ఈ యువ సంచలనం.. యాన్సెన్ ఓవర్లో స్కేర్ లెగ్, మిడాన్ మీదుగా రెండు భారీ సిక్సలు కొట్టాడు. ఆ తర్వాత అతడి బాదుడుకు బలైంది స్టోయినిస్. అతడి బౌలింగ్‌లోనూ రెండు భారీ సిక్సలతో 17 రన్స్ రాబట్టడమే గాక 29 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా సాగుతున్న చెన్నై జోరుకు చాహల్ బ్రేకులు వేశాడు. అతడి 12వ ఓవర్లో బంతిని స్వీప్ చేయబోయిన రుతురాజ్.. బౌండరీలైన్ వద్ద వధేరా చేతికి చిక్కడంతో 55 బంతుల్లో 96 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వైశాక్ వేసిన మరుసటి ఓవర్లో థర్డ్ మ్యాన్ వద్ద చాహల్‌కు క్యాచ్ ఇవ్వడంతో మాత్రె ఇన్నింగ్స్ ముగిసింది. కార్తీక్ (1) విఫలమైనా ఆరో స్థానంలో వచ్చిన సర్ఫరాజ్.. ఉన్నది కొద్దిసేపే అయినా టెక్నిక్‌తో కూడిన ఆటతో ఆకట్టుకున్నాడు. అర్ష్‌దీప్, వైశాక్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. సర్ఫరాజ్ నిష్క్రమించినా అప్పటికే క్రీజులో కుదురుకున్న దూబె.. భారీ షాట్లతో చెన్నైకి ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

### పంజాబ్ ఆడుతూ పాడుతూ..

ఛేదనను పంజాబ్ దూకుడుగానే ఆరంభించింది. ఓపెనర్లు ప్రియాన్ష్, ప్రభ్‌సిమ్రన్ వేగంగా ఆడటంతో పవర్ ప్లేలో ఆ జట్టు 68/1తో పటిష్ట స్థితిలో నిలిచింది. హెన్రీ రెండో ఓవర్లో ప్రియాన్ష్ 4, 6, 4 బాదగా.. కంబోజ్ ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ మూడు బౌండరీలతో అలరించాడు. ధాటిగా ఆడే క్రమంలో ఆర్యను హెన్రీ బౌల్డ్ చేసినా.. గత మ్యాచ్ హీరో కూపర్ కనోలితో కలిసి ప్రభ్‌సిమ్రన్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు 33 పరుగులు జోడించింది. అయితే నూర్ అహ్మద్ 9వ ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ రనౌట్ అవగా 12వ ఓవర్లో కనోలిని కంబోజ్ ఔట్ చేయడంతో కింగ్స్ మూడో వికెట్ కోల్పోయింది. 6 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 62 రన్స్ అవసరమవగా క్రీజులో ఉన్న కెప్టెన్ శ్రేయస్, వధేరా చెన్నై బౌలర్లను చెడుగుడు ఆడుకున్నారు. ముఖ్యంగా మంచి ఫామ్‌మీదున్న అయ్యర్.. బౌండరీలతో దుమ్మురేపాడు. తన ఇన్నింగ్స్‌లో 4ఫోర్లు, 3సిక్సలతో విరుచుకుపడ్డాడు. వెంటవెంటనే అయ్యర్, నేహాల్ వధేరా(10) ఔటైనా..శశాంక్‌సింగ్ (14 నాటౌట్), స్టొయినిస్(9 నాటౌట్) పంజాబ్‌కు అలవోక విజయాన్నందించారు.

### సంక్షిప్త స్కోర్లు

చెన్నై: 20 ఓవర్లకు 209/5 (మాత్రె 73, దూబె 45లి, వైశాక్ 2/38, చాహల్ 1/21);

పంజాబ్: 18.4 ఓవర్లలో 210/5(అయ్యర్ 50, ప్రభ్‌సిమ్రన్ 43, కంబోజ్ 2/43, హెన్రీ 2/54)

# సన్‌రైజర్స్ కెప్టెన్సీపై చర్చ

### నాకు కూడా ఇలాగే జరిగిందంటూ ధోనీ విషయాన్ని గుర్తుచేసిన యువీ!

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేకపోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టు తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ కిషన్‌ను నియమించింది. ఈ నిర్ణయం క్రీడా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. చాలాకాలంగా జట్టుతో కొనసాగుతున్న యువ ఆల్‌రౌండర్ అభిషేక్ శర్మకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారని అందరూ భావించినప్పటికీ, ఫ్రాంచైజీ యాజమాన్యం ఇషాన్ వైపు మొగ్గు చూపింది. ఈ నిర్ణయం పట్ల టీమిండియా మాజీ దిగ్గజం యువరాజ్ సింగ్ తన అసంతృప్తిని, నిరాశను బహిరంగంగా వ్యక్తం చేశాడు. అభిషేక్ శర్మకు కొన్నేళ్లుగా నెట్స్‌లో శిక్షణ ఇస్తున్న యువరాజ్ సింగ్, అతడిని కెప్టెన్‌గా ఎంపిక చేయకపోవడం సరైంది కాదన్నాడు. స్పోర్ట్స్ తక్‌తో యువీ మాట్లాడుతూ... "ఈ నిర్ణయం నన్ను కాస్త నిరాశపరిచింది. ఇషాన్ కిషన్ ఎదుగుదల అంటే నాకూ ఇష్టమే. కానీ, ఒక ఆటగాడి కోణంలో ఆలోచించండి. అభిషేక్ శర్మ ఏడేళ్లుగా ఒకే ఫ్రాంచైజీకి తన సర్వస్వాన్ని అందిస్తున్నాడు. తన రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఉంటూ, ఆ జట్టును గెలిపించాడు. అలాంటి ఆటగాడికి నాయకత్వ బాధ్యతలు ఇవ్వకపోతే, అతను ఎలాంటి మానసిక స్థితితో ఆడతాడు?" అని యువరాజ్ ప్రశ్నించాడు. అయితే, ఇషాన్, అభిషేక్ మధ్య మంచి స్నేహం ఉండటం ఈ ఎదురుదెబ్బ నుంచి కోలుకోవడానికి సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా యువరాజ్ తన కెరీర్‌లోని ఒక సంఘటనను గుర్తుచేసుకున్నారు. "2007లో భారత జట్టులో నేను వైస్-కెప్టెన్‌గా ఉన్నాను. సెహ్వాగ్, హర్భజన్ సింగ్ వంటి సీనియర్లు ఉన్నారు. కానీ, ఎక్కడి నుంచో వచ్చి ఎంఎస్ ధోనీ కెప్టెన్ అయ్యాడు. దానికి కారణాలు ఏవైనా కావచ్చు. కొందరి తలరాతలో నాయకుడిగా ఎదగాలని రాసిపెట్టి ఉంటుంది. కానీ, ఏళ్ల తరబడి జట్టు కోసం కష్టపడిన వారికి అవకాశం రానప్పుడు ఆటగాడిగా నిరాశ కలగడం సహజం" అని వివరించాడు. ఫ్రాంచైజీ నిర్ణయంతో తాను ఏకీభవించలేనని, అయితే ఇప్పుడు నిర్ణయం జరిగిపోయిందని యువరాజ్ అన్నాడు. "రేపు హైదరాబాద్ గెలిస్తే నా మాటలు తప్పని నిరూపితం కావచ్చు. కానీ, నా అభిప్రాయం ప్రకారం వారి బౌలింగ్ చాలా బలహీనంగా ఉంది. నాయకుడిగా ఎదిగేందుకు ఐపీఎల్ గొప్ప వేదిక. అభిషేక్‌కు ఆ అవకాశం ఇచ్చి ఉండాల్సింది. ఏదేమైనా ఈ నిరాశను పక్కనపెట్టి, కెప్టెన్‌కు మద్దతు ఇస్తూ, జరిగిన అవమానాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత కష్టపడి ఆడాలని అభిషేక్‌కు చెప్పాను" అని యువీ చెప్పుకొచ్చాడు.



# రెండుసార్లు ఓడినంత మాత్రాన ప్రపంచమేమీ అంతం కాదు: రహానే

ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర ఓటమి తర్వాత, కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్ అజింక్య రహానే జట్టు సభ్యులలో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేశాడు. వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిపోయినంత మాత్రాన ప్రపంచం ఏమీ అంతం కాదని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆటగాళ్లకు ధైర్యం చెప్పాడు. గురువారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ 65 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లను ఉద్దేశించి రహానే మాట్లాడాడు. ఈ గేమ్‌లో ఎన్నో సానుకూల అంశాలు ఉన్నాయని, ముఖ్యంగా పది ఓవర్ల తర్వాత బౌలర్లు అద్భుతంగా పుంజుకుని సన్‌రైజర్స్ బ్యాటర్లను కట్టడి చేసిన తీరు అద్భుతమని ప్రశంసించాడు. కేకేఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విడుదల చేసిన



వీడియోలో రహానే ఈ వ్యాఖ్యలు చేశాడు. "డ్రెస్సింగ్ రూమ్‌లో మనం ప్రతిరోజూ ఏం ఆలోచిస్తామనేదే నాకు ముఖ్యం. మన ఆటగాళ్ల ప్రయత్నం ప్రశంసనీయం. మీలో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. ఏ పరిస్థితిలోనైనా జట్టును గెలిపించగల సత్తా మీకుంది. ఆ నమ్మకాన్ని కోల్పోవద్దు" అని రహానే పేర్కొన్నాడు. భారీ లక్ష్య ఛేదనలో తొలి బంతి నుంచే బ్యాటర్లు చూపిన పోరాట పటిమను కూడా కెప్టెన్ మెచ్చుకున్నాడు. "ప్రపంచం మన గురించి ఏమనుకున్నా పట్టించుకోవద్దు. మనపై మనకు నమ్మకం ఉంటే చాలు" అని రహానే స్పష్టం చేశాడు. కాగా, కేకేఆర్ చరిత్రలో ఒక సీజన్‌ను వరుసగా రెండు ఓటములతో ప్రారంభించడం ఇది కేవలం రెండోసారి మాత్రమే. కేకేఆర్ తన తర్వాతి మ్యాచ్‌లను ఏప్రిల్ 6న పంజాబ్ కింగ్స్‌తో, ఏప్రిల్ 9న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది.

# అభిషేక్ శర్మకు షాక్

### మ్యాచ్ ఫీజులో భారీ కోత



సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యువ ఓపెనర్ అభిషేక్ శర్మకు ఐపీఎల్ నిర్వాహకులు జరిమానా విధించారు. కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో గురువారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో అసభ్య పదజాలం వాడినందుకు అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా జత చేశారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.3ను అభిషేక్ ఉల్లంఘించినట్టు మ్యాచ్ రిఫరీ నిర్ధారించారు. మైదానంలో ఆటగాళ్లు వాడే అసభ్యకరమైన లేదా అవమానకరమైన భాష.. స్టంప్ మైకుల ద్వారా గానీ, ఇతర మార్గాల్లో గానీ ప్రేక్షకులకు వినిపిస్తే ఈ నిబంధన వర్తిస్తుంది. ఇది లెవల్ 1 తప్పిదం కిందకు వస్తుందని, అభిషేక్ తన తప్పును అంగీకరించి, మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షకు కట్టుబడి ఉన్నాడని ఐపీఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. లెవల్ 1 ఉల్లంఘనలకు మ్యాచ్ రిఫరీ నిర్ణయమే అంతిమమని స్పష్టం చేసింది. అయితే, అభిషేక్ ఎందుకు అసభ్యంగా ప్రవర్తించాడనే దానిపై ఐపీఎల్ ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. కానీ, తన వివాదాస్పద ఔట్ పట్ల తీవ్ర అసహనంతోనే అతను అలా ప్రవర్తించి ఉంటాడని పలువురు భావిస్తున్నారు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో డీప్‌లో క్యాచ్ ఇవ్వగా, థర్డ్ అంపైర్ పలుమార్లు సమీక్షించినా క్యాచ్‌పై సందేహాలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ అంపైర్ అతన్ని ఔట్‌గా ప్రకటించడంతో అభిషేక్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఈ వివాదం పక్కన పెడితే, ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ అద్భుతంగా రాణించాడు. కేవలం 21 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 48 పరుగులు చేసి సన్‌రైజర్స్ భారీ స్కోరుకు బాటలు వేశాడు. ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 226 పరుగులు చేయగా, కేకేఆర్‌ను 161 పరుగులకే కట్టడి చేసి విజయం సాధించింది. ఏప్రిల్ 5న సన్‌రైజర్స్ తమ తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది.



# ముగ్గురయ్యామన్న రష్మిక..

స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న చేసిన తాజా సోషల్ మీడియా పోస్ట్ నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. ఆమె షేర్ చేసిన ఒక చిన్న యానిమేషన్ వీడియోతో అభిమానులు గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా ఇప్పుడు మేము ముగ్గురం అయ్యామంటూ ఇచ్చిన క్యాప్షన్ చుట్టూ రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల హీరో విజయ్ దేవరకొండను వివాహం చేసుకున్న రష్మిక.. పెళ్లి తర్వాత కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులతో టచ్ లో ఉన్నారు. పెళ్లి ఫోటోలు, వీడియోలు ఇప్పటికీ ట్రెండ్ అవుతుండగా, ఈ కొత్త పోస్ట్ మాత్రం మరింత ఆసక్తిని రేకెత్తించింది. యానిమేషన్ వీడియోలో రష్మిక, విజయ్ కార్టూన్ రూపంలో కనిపిస్తారు. వీరి మధ్యలో ఒక చిన్న పొద్దుతిరుగుడు పువ్వు (సన్ ఫ్లవర్) ఉండటం ప్రత్యేకంగా కనిపించింది. ఆ వీడియో చూసిన వెంటనే అభిమానులు తమదైన అర్థాలు చేసుకోవడం ప్రారంభించారు. కొందరు ఇది గుడ్ న్యూస్ కు సిగ్నలా? రష్మిక ప్రెగ్నెంటా? అంటూ సందేహాలు వ్యక్తం చేస్తే, మరికొందరు క్యూట్ కాన్సెప్ట్ అంటూ ప్రశంసించారు. అయితే, అసలు విషయం మాత్రం వేరేలా ఉంది. ఆ పోస్ట్ కు ప్రెగ్నెన్సీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమవుతోంది. రష్మిక చాలా కాలంగా రూ అనే పొద్దుతిరుగుడు పువ్వు క్యారెక్టర్ తో ఒక ప్రత్యేక యానిమేషన్ ప్రపంచాన్ని నిర్మిస్తున్నారని చెప్పాలి. ఆ క్యారెక్టర్ ఆమె వ్యక్తిత్వంలోని పాజిటివిటీ, ఉత్సాహాన్ని రిఫ్లెక్ట్ చేస్తోంది. ఆ యానిమేటెడ్ ప్రాజెక్ట్ ను ప్రముఖ కంటెంట్ ప్లాట్ ఫామ్ టెర్రబిలీ టైనీ టైల్స్ సహకారంతో రూపొందించారు. రష్మిక ఉ రూ పేరుతో ఈ యానిమేషన్ సిరీస్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఇందులో రష్మిక, రూ మధ్య ఉన్న అనుబంధాన్ని క్యూట్ స్టోరీల రూపంలో చూపిస్తున్నారు. ఇప్పుడు ఆ యానిమేషన్ ప్రపంచంలోకి విజయ్ ను కూడా తీసుకొచ్చారు. అంటే రష్మిక, రూ తోపాటు ఇప్పుడు విజయ్ కూడా డిజిటల్ ఫ్యామిలీ లో భాగమయ్యారు. క్యాప్షన్ కూడా దీనికి సంకేతం. అంటే, ఇది ఒక క్రియేటివ్ అనౌన్స్మెంట్ మాత్రమే కానీ, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన గుడ్ న్యూస్ కాదని స్పష్టమవుతోంది. అదే సమయంలో వీడియోలో కనిపించిన గుడ్డు బొమ్మ, సన్ ఫ్లవర్ వంటి ఎలిమెంట్లు కూడా కేవలం యానిమేషన్ లో భాగమే. వీటిని వాస్తవ జీవితంతో లింక్ చేయాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. అయితే ఆ చిన్న క్లిప్ మాత్రం అభిమానుల్లో పెద్ద చర్చలు రేపింది. మొత్తంగా, రష్మిక చేసిన పోస్ట్ ఒక క్రియేటివ్ అప్డేట్ మాత్రమే. అయితే అభిమానుల ఊహాగానాలతో అది పెద్ద సెన్సేషన్ గా మారింది. సోషల్ మీడియాలో ఒక చిన్న పోస్ట్ కూడా ఎంత పెద్ద చర్చకు దారి తీస్తుందో మరోసారి స్పష్టమైంది. దీనిపై రష్మిక మళ్లీ స్పందిస్తారేమో వేచి చూడాలి.

# పాకెట్ నవల్ మూవీతో ఎంతో నేర్చుకున్నా

## నటి మాళవికా మోహనన్

ఒంటరితనం వల్ల తాను ఎంతో బాధ పడ్డానని నటి మాళవిక మోహనన్ తెలిపారు. సోషల్‌మీడియా వేదికగా మార్చి నెల అనుభవాలను అభిమానులతో పంచుకున్న ఆమె ఈమేరకు పోస్ట్ పెట్టారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో 'పాకెట్ నవల్' కోసం వర్క్ చేయడం. అత్యుత్తమ దర్శకుల్లో ఆయన ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన మూవీ మేకింగ్ స్టైల్‌ను గమనించడం.. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలుచుకోవడం.. కెరీర్‌పరంగా అదొక అద్భుతమైన సృజనాత్మక అనుభవం. షూటింగ్‌లో భాగంగా నెలలో చాలా రోజులు చెన్నైలోనే గడిపా. వర్క్ మంచిగానే ఉన్నప్పటికీ ఇంటికి అంతకాలం దూరంగా ఉండటం ఊహించిన దానికంటే ఎక్కువగా కుంగదీసింది. రోజంతా కష్టపడి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఒక్కదాన్నే ఉన్నాననే ఫీలింగ్ అంత సులభంగా తీసుకోలేకపోయా. నా కుటుంబసభ్యులు నన్ను చూడటానికి చెన్నై వచ్చినప్పుడు నాకెంతో ఉపశమనంగా అనిపించింది. చెన్నై, మహాబలిపురంలోని దేవాలయాలను సందర్శించా. ఇష్టమైన భోజనం చేశా. హాయిగా సమయాన్ని ఆస్వాదించా. కొన్ని రోజుల క్రితమే ముంబయికి తిరిగివచ్చా. ఇంటికి దూరంగా ఉన్నాననే భావన నుంచి బయటకు వచ్చేందుకు సాయంత్రం వేళల్లో పడవ ప్రయాణానికి వెళ్లేదానిని అని మాళవిక రాసుకొచ్చారు.



# ఓటిటిలోకి ఎస్ సరస్వతి మూవీ

వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ఎస్. సరస్వతి'. గత నెల మార్చి 6న థియేటర్లలో విడుదలై ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి అడుగుపెట్టింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాలో వరలక్ష్మితో పాటు ప్రకాశ్ రాజ్, ప్రియమణి, జీవా, మురళీ శర్మ, రావు రమేశ్, రాధిక శరత్‌కుమార్ వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. కథ విషయానికి వస్తే, లక్ష్మి అనే ఓ అనాథ మహిళ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన కూతురు 'ఎస్. సరస్వతి'ని ఎంతో ప్రేమగా పెంచుకుంటుంది. అయితే ఆగస్టు 15న తన కూతురిని స్కూల్లో దింపి ఉద్యోగానికి వెళ్లిన లక్ష్మి.. ఆ తర్వాత తన కూతురు కనిపించడం లేదని, స్కూల్లోనే ఆమెపై అఘాయిత్యం జరిగిందని పోలీసులను ఆశ్రయిస్తుంది. పోలీసులు విచారించగా అసలు అలాంటి పాపే ఆ స్కూల్లో లేదని తేలడంతో కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఇంతకీ ఆ పాప ఏమైంది, లక్ష్మి చెబుతున్నది నిజమా లేక ఇదంతా ఆమె భ్రమా అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సాగుతుంది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఇప్పుడు నేరుగా ప్రైమ్ వీడియోలో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.

# యోధుడిగా సాయి దుర్గ తేజ్

## ఆసక్తి రేపుతున్న కొత్త సినిమా కాన్సెప్ట్ పోస్టర్!




సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తన కెరీర్‌లో 19వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఎస్డీటీ19 అనే వర్కింగ్ టైటిల్‌తో రానున్న ఈ సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. యుగాల నాటి రహస్యాలు, ఊహకందని శక్తుల నేపథ్యంలో ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది. విడుదలైన పోస్టర్‌లో సాయి తేజ్ ఒక దట్టమైన అటవీ ప్రాంతంలో శక్తివంతమైన యోధుడిలా నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించారు. ఆకాశంలో వింత మేఘాలు, ఒక రహస్య పర్వతం, కాంతి పుంజాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనికి 'యుగాల నాటి రహస్యాలు.. ఊహకు అందని అపరిమితమైన శక్తి' అనే క్యాప్షన్ జోడించడంతో ఇదొక మైథలాజికల్ టచ్ ఉన్న కాస్మిక్ అడ్వెంచర్ డ్రామా అని తెలుస్తోంది. ఇటీవల 'క' చిత్రంతో విజయం సాధించిన యువ దర్శకులు సుజిత్, సందీప్ ఈ ప్రాజెక్టుకు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాతో సాయి తేజ్ నిర్మాతగా కూడా మారుతుండటం విశేషం. తన తల్లి పేరు మీద 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే బ్యానర్‌ను స్థాపించి, ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

# వేసవిలో నవ్వుల వినోదం

## నీహారిక రాకాస చిత్రం



కమిటీ కుర్రోళ్లు'తో నిర్మాతగా తన అభిరుచిని చాటారు నిహారిక కొణిదెల. ఇప్పుడు సంగీత్ శోభన్ కథానాయకుడిగా బలమైన ప్రచారంతో 'రాకాస' సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. వీరబాబు అలియాస్ వీరు (సంగీత్ శోభన్) తాను ప్రేమించిన అమ్మాయి కోసం అమెరికా నుంచి ఎంతో హుషారుగా ఊరికి తిరిగొస్తాడు. అయితే అప్పటివరకూ తనని ఫోన్ కాల్స్‌లో కవ్విస్తూ, ముద్దు ముద్దుగా మాట్లాడిన ఆ అమ్మాయి మరొకరితో పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమైందని తెలుసుకుంటాడు. ఎలాగైనా ఆ పెళ్లిని ఆపాలని తన స్నేహితుడు బాలు (గెటప్ శ్రీను)తో కలిసి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. అందులో భాగంగా తనతోపాటు చిన్నప్పుడు కలిసి చదువుకున్న సుబ్బలక్ష్మి (నయన్ సారిక)నీ కలుస్తారు. చివరికి వీరు, సుబ్బలక్ష్మి మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఊరి సమీపంలోని రాక్షస కోట నరబలి కోరడం అక్కడ ఆనవాయితీ. మూడు సంకేతాల తర్వాత ఊరంతా కలిసి ఒకరి పేరుని ఖరారు చేస్తుంటారు. ఆ వ్యక్తిని కోటలోకి పంపుతారు. అలా చేస్తేనే ఊరికి మంచి జరుగుతుందని, లేదంటే బ్రహ్మ రాక్షసుడి కారణంగా ఊరంతా నాశనమవుతుందనేది స్థానికుల నమ్మకం. అయితే ఊహించని రీతిలో వీరు కోటలోకి వెళ్లాల్సి వస్తుంది. మరి కోటలోకి వెళ్లిన వీరు తిరిగొచ్చాడా? అతన్ని కాపాడేందుకు సుబ్బలక్ష్మి, బాలు ఏం చేశారు? ఇంతకీ ఆ కోటలో ఉన్న రాక్షసుడి చరిత్ర ఏమిటనే విషయాల్ని తెరపై ప్రదర్శించారు. ఒక కోట…అందులో భీకరమైన బ్రహ్మ రాక్షసి అనగానే ఎవరికైనా హారర్ నేపథ్యమే గుర్తొస్తుంది. ప్రచార చిత్రాలు కూడా అదే అభిప్రాయాన్నే కలిగిస్తాయి. కానీ, ఈ సినిమా భయపెట్టడం కంటే కూడా, ఫాంటసీ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ కథలో లీనం చేయడంపైనే ఎక్కువగా దృష్టి పెట్టింది. హారర్ కామెడీతో కాకుండా, ఓ ఫాంటసీ కామెడీ కథగా దీనిని తీర్చిదిద్దారు. థియేట్రికల్ అనుభూతిని పంచేలా సాగే కోట నేపథ్యంలోని సన్నివేశాలు, ద్వితీయార్ధంలో కామెడీ సినిమాకి బలం. చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో చెప్పినట్టుగా సన్నివేశాలన్నీ చందమామ కథలా చిన్నారులకు నచ్చేలా ఉంటాయి. ఊరి కథ, మూడు హెచ్చరికలు అంటూ సినిమా ఆసక్తికరంగానే మొదలవుతుంది. ద్వితీయార్ధంలో హీరో కోటలోకి వెళ్లినప్పట్నుంచే సినిమా అసలు సిసలు ఆసక్తిని రేకెత్తిస్తుంది. కోటని చూపించిన విధానం, తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తిని రేకెత్తించిన తీరు, రాక్షసుడి చరిత్ర, ప్రధాన పాత్రలు భయపడుతూనే నవ్వించడం సినిమాకి కలిసొచ్చింది. ప్రేక్షకుల ఊహలకు అందని విధంగా పతాక సన్నివేశాలు మలిచారు. కొన్ని మలుపులు మెప్పిస్తాయి. ద్వితీయార్ధం స్థాయిలో ప్రథమార్ధం కూడా ప్రభావం చూపించి ఉంటే ఈ సినిమా ఫలితం వేరుగా ఉండేది. మొత్తంగా అక్కడక్కడా నవ్విస్తూ, భయపెడుతూ, సెలవుల్లో పిల్లలు ఆస్వాదించేందుకు తగ్గ సరికొత్త కాల్పనిక ప్రపంచాన్ని ఆవిష్కరించిన చిత్రమిది. వీరు పాత్రలో సంగీత్ శోభన్ ఒదిగిపోయాడు. గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, నయన్ సారికతో కలిసి ఆయన చేసిన అల్లరి అక్కడక్కడా నవ్విస్తుంది. కామెడీలో బలం లేకపోయినా సరే, తన నటనతో ఆ సన్నివేశాలపై ప్రభావం చూపించే ప్రయత్నం చేశారు. వెన్నెల కిశోర్ పాత్ర పరిచయం తర్వాత సినిమాలో కామెడీ మోతాదు పెరిగింది. బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి పాత్రలు సినిమాలో ప్రధానంగా కనిపిస్తాయి. ఆశిష్ విద్యార్థి, రోహన్ రాయ్ తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్, ఏప్రిల్ 03: బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే, జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జయంతి వేడుకల పోస్టర్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్ దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 5న కరీంనగర్ సివిల్ హాస్పిటల్ సమీపంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. ఈసారి గతంలో కంటే మరింత వైభవంగా జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను కూడా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెల మహనీయుల మాసమని, ఈ నెలలో జన్మించిన మహనీయుల సేవలను స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన దళితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణం

**సీజ్ చేయాలిని బీఎస్పీ నేత పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్**



హుస్నాబాద్,జనత న్యూస్: మండల పరిధిలోని పోతారం (ఎస్) గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాన్ని తక్షణమే సీజ్ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇటీవల కొత్త మద్యం టెండర్లలో భాగంగా జాతీయ రహదారి పక్కనే ఈ వైన్స్ ఏర్పాటు చేశారని, నిబంధనల ప్రకారం హైవే నుండి 500 మీటర్ల దూరంలో ఉండాల్సిన దుకాణాన్ని రోడ్డుకు ఆనుకునే నిర్మించడం వల్ల వాహనాల పార్కింగ్‌తో నిత్యం ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దుకాణానికి అనుబంధంగా ఉన్న పర్మిట్ రూంలో నిబంధనలకు విరుద్ధంగా హోటల్ మాదిరిగా మటన్, చికెన్, చేపల వంటి ఆహార పదార్థాలు విక్రయిస్తూ, కుర్చీలు వేసి ఇష్టారాజ్యంగా మద్యాన్ని అమ్ముతున్నారని రవీందర్ గౌడ్ మండిపడ్డారు. పర్మిట్ రూంలో కల్పిస్తున్న ఇటువంటి సౌకర్యాల వల్ల యువత భారీగా మద్యానికి బానిసలై, మత్తులో వాహనాలు నడుపుతూ ప్రాణాపాయ స్థితిలో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.హుస్నాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారులు ఇన్ని ఉల్లంఘనలు జరుగుతున్నా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ కూడా స్పందించి హైవేపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని, విచారణ జరిపి తగిన కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హైనా దాడిలో లేగదూడలు, మేకలు మృతి



చిగురుమామిడి,జనత న్యూస్: మండలంలోని సుందరగిరి గ్రామంలో హైనా దాడిలో మూడు లేగదూడలు, రెండు మేకలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన రైతు గండికోట పెద్దశ్రీనివాస్ వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్డులో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ కనిపించిన అడుగుల ఆధారంగా హైనా దాడి జరిగినట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి శేఖర్ తెలిపారు.రైతులు పొలాల వద్ద పశువులను ఇనుపకంచెలతో రక్షణగా ఉంచుకోవాలని సూచించారు.అడవి మృగాల దాడిలో మృతి చెందిన పశువులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందేందుకు 'మీ సేవ'లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.ఈ ఘటనలో దాదాపు రూ.50 వేల విలువైన మూడు లేగదూడలు, రూ.16 వేల విలువైన రెండు మేకలు మృతి చెందినట్లు రైతు శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల రూ.2.5 లక్షల అప్పు చేసి మూడు ఆవులను కొనుగోలు చేసిన రైతుకు ఈ ఘటన తీవ్ర ఆర్థిక నష్టం కలిగించిందని గ్రామస్తులు చెప్పారు.బాధిత రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరారు.

# తోటపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా సర్పంచ్ బంక లక్ష్మీ చందు హాజరు**




హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ మండలం తోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు సభ, వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, క్రమశిక్షణతో కూడిన కృషితోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యాబుద్ధులతో పాటు మంచి ప్రవర్తనను అలవర్చుకుని తల్లిదండ్రులకు, గురువులకు, జన్మనిచ్చిన గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఐదో తరగతి విద్యార్థులతో కేక్ కట్ చేయించి వేడుకగా వీడ్కోలు పలికారు. ఆటపాటలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాంధీ, ఉపాధ్యాయులు గాజుల భాగ్యలక్ష్మి, పోషవేణి రాధిక, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# "స్వర్ణ కిలారి" కి గూడూరి పురస్కారం.

సిరిసిల్ల. ఏప్రిల్ 3. జనత న్యూస్. సాహిత్య రంగంలో సేవలు అందించిన వారికి సిరిసిల్ల నుండి అందించే "గూడూరు సీతారాం" సాహితీ పురస్కారం ప్రముఖ రచయిత్రి స్వర్ణ కిలారి రచించిన నల్ల కలువలు రచనకు పురస్కారం అందించనున్నట్లు గూడూరు సీతారాం పురస్కార కమిటీ తెలిపింది. ఏప్రిల్ ల్ 5 ఆదివారం రోజున జిల్లా గ్రంథాలయంలో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. గతంలో పురస్కారానికి పూడూరి రాజిరెడ్డి, డాక్టర్ సూర్య ధనుంజయ్, పిన్నంశెట్టి కిషన్,లు అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, బహు భాషా వేత్త డాక్టర్ నలిమేల భాస్కర్, ప్రముఖ కవి జూకంటి జగన్నాథం , మారసం వ్యవస్థాపకులు డాక్టర్ పత్తిపాక మోహన్, గూడూరి వేణు హాజరవుతున్న నిర్వాహకులు తెలిపారు.





# గజ వాహనంపై ఊరేగిన లక్ష్మీనరసింహస్వామి



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో గుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా , శుక్రవారం స్వామి అమ్మవారు గజ( ఏనుగు) వాహనంపై పూరవీధుల్లో విహరిస్తూ, భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వామి అమ్మవారికి స్వాగతం పలికి, లక్ష్మీ నరసింహుల కృపకు పాత్రుడైనారు.

# వార్డు సభ్యుల సంక్షేమ సంఘం బెజ్జంకి మండల అధ్యక్షుడిగా పులి శ్రీకాంత్ గౌడ్



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని వడ్లూరు గ్రామానికి చెందిన 5వ వార్డు సభ్యులు పులి శ్రీకాంత్ గౌడ్ ను, బెజ్జంకి మండల వార్డు సభ్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు, తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజేశం గౌడ్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పులి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తనను వార్డు సభ్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రాజేశం గౌడ్ కు, మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎలుక శ్రీశైలం యాదవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు, మండల వార్డుల సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని, జిల్లా నాయకత్వం, రాష్ట్ర నాయకత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ , తన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి

**వడ్లూర్ సర్పంచ్ పులి రమేష్ గౌడ్.**



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని వడ్లూరు గ్రామంలో , "గ్రామ స్వరాజ్యం స్వచ్ఛంద సంస్థ" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన , కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని మహిళలు ఈ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు గ్రామంలోనే ఉపాధి పొందడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజ్జంకి మరియా అనిల్, కుట్టు మిషన్ శిక్షణ సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ స్వరూప, వార్డు సభ్యులు మిట్టపల్లి భూపతి, మహంకాళ స్వామి, మెండే కొమురయ్య, ఎన్ హెచ్ ఆర్ కమిటీ సభ్యులు జెల్ల చంద్రయ్య, బాలయ్య సార్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కూతురికి చేయూత

జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన శ్రీ హర్ష - రుక్మిణి దంపతులు ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా, తన స్నేహితులు మండల కేంద్రంలో గల గీతాశ్రమ పాఠశాలలో తనతో చదువుకున్న 2008 2009 సంవత్సరానికి చెందిన , పదవ తరగతి స్నేహితులు , శ్రీ హర్ష రుక్మిణిల కుమార్తె రిత్విక 4సం :కు శుక్రవారం లక్ష రూపాయలు మ్యాచువల్ ఫండ్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి, బాండ్ పేపర్ ను మృతుడి తల్లిదండ్రులకు అందించారు.



# పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య.

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.**



సిరిసిల్ల, ఏప్రిల్ . జనత న్యూస్. పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య అని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి అధికారులతో కలిసి పూల మాలలు వేసి నివాళు లుఅర్పించారు .అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్, ఎగుట్ల కనకయ్య, నాగం కుమార్, చిమల్ల మల్లేశం,స్తంబ లచ్చయ్య , వేముల నాగరాజు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకులు మృతి



కరీంనగర్, ఏప్రిల్ 03: కరీంనగర్ నగర పరిధిలోని బొమ్మకల్ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం రాత్రి సుమారు 10:15 గంటల సమయంలో తీగలవంతెన వైపు నుండి అతివేగంతో వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు బొమ్మకల్ వద్ద సమీర్ దాబా ముందు పార్క్ చేసి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టింది. ఢీకొన్న వేగం ఎక్కువగా ఉండటంతో కారు లారీ కిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు యువకులలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21)గా గుర్తించారు. ఇతర ఇద్దరు యువకులు మహమ్మద్ అద్నాన్, మహమ్మద్ అబ్రార్ గాయపడగా, వారిని చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అందులో అద్నాన్‌కు తీవ్ర గాయాలు కాగా, అబ్రార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం ఉదయం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంపై రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి నుండి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.

# మంటల్లో ఆటో... ఆర్పిన ఫైర్ ఇంజన్




తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న టాటా ఏస్ ఆటో తిమ్మాపూర్ మండలం ఇంద్రనగర్ వద్ద మంటల్లో కాలిపోయింది. ప్రయాణికులతో సిద్దిపేటకు వెళుతుండగా ఇంజన్లో పొగలు రావడంతో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరు చెందిన డ్రైవర్ అహ్మద్ పాషా పక్కకు ఆపి అందులోని ప్యాసింజర్లను దించాడు. ఇంజన్లో పొగలు రావడంతో పోలీసులకు, ఫైర్ సిబ్బందికి కు సమాచారం అందించగా కరీంనగర్ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పేసింది. ఆటో పూర్తిగా కాలిపోయిందని డ్రైవర్ అహ్మద్ పాషా తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరు చెందిన అహ్మద్ పాషా తో పాటు ఆరుగురు ప్రయాణికులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలు



కరీంనగర్, ఏప్రిల్ 04: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డి కొమురయ్య అని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బీరప్ప యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాల్గొన్న వారికి చల్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయుడిగా ఆయనను కొనియాడారు. దొడ్డి కొమురయ్య పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జనగామ జిల్లా కడకవెండి గ్రామంలో గొర్రెల పెంపకందారుల కుటుంబంలో జన్మించిన దొడ్డి కొమురయ్య కమ్యూనిస్టు భావజాలంతో సాయుధ పోరాటం చేసి, నిజాం పాలనలో దొరల దమనకాండను ఎదిరించి ప్రజలను వెట్టిచాకిరీ నుండి విముక్తి చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మేయర్ తెలిపారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, "పోరాడితే పోయేదేమీ లేదన్న ధైర్యంతో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య" అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్రె పద్మ అనిల్, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, గాజ రమ శివరాం, నర్సింగ్, కురుమ సంఘం అధ్యక్షుడు బండారి శేఖర్, మాజీ కార్పొరేటర్లు, సంఘ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం



కరీంనగర్, ఏప్రిల్ 03: తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. శుక్రవారం రాత్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆర్డీవో కే. మహేశ్వర్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నాయకులు కూడా శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ ఆర్డీవోతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. లక్ష్మణ్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఉషారాణి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, ఐజేయు జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, జర్నలిస్టు యూనియన్ నాయకులు ఒంటెల కృష్ణ, ఎలగందుల రవీందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా



కరీంనగర్, ఏప్రిల్ 03: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అధికారికంగా నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన త్యాగం ప్రజల హక్కుల సాధనకు ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం ట్రస్ట్ అధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎగుర్ల అశోక్, మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, మీసా రమాదేవి, బీసీ సంఘం నాయకురాలు గుంటి స్వరూపతో పాటు కురుమ సంఘం నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించాలి: తిమ్మాపూర్ జేపీసీ డిమాండ్



కరీంనగర్, ఏప్రిల్ 04: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలపై ఉన్న ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ రాజకీయ, ప్రజాసంఘాల జేఏసీ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. జేఏసీ సమావేశంలో నేతలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విగ్రహాలు ముసుగులతో ఉండటం ప్రజాస్వామ్యవాదులకు అవమానకరమని అభిప్రాయపడ్డారు. ఈ నెల 5న జరగనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించే కార్యక్రమాలకు అంబేద్కర్ వాదులు, బహుజన నాయకులు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ముసుగుల తొలగింపు విషయంలో త్వరితగతిన కార్యాచరణ రూపొందించాలని జేఏసీ సభ్యులు మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, కనకం రాములు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సముద్రాల లక్ష్మణ్, కొయ్యడ మురళి, హరీష్, ఎల్కపల్లి లక్ష్మణ్, పొన్నాల చిరంజీవి, జె. ప్రణయ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్‌గా సముద్రాల లక్ష్మణ్ నియామకం



తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (1033) కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల లక్ష్మణ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జెబి రావు తెలిపారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతుడైన లక్ష్మణ్ అంబేద్కర్ భావజాలాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నందున ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే దేశ పరిపాలన జరుగుతోందని, సమాజంలో ఎవరూ అసమానతలకు గురికాకుండా అవగాహన కల్పించడం సంఘ ప్రతినిధుల బాధ్యత అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు కనకం రాములు లక్ష్మణ్‌కు అభినందనలు తెలిపారు.

# మేడారంలో తీవ్ర విషాదం

**రాతి కట్టడం కూలి బాలుడికి గాయాలు**

**ములుగు,ఏప్రిల్3 :** ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం.. ఒక చిన్నారి జీవితంలో చీకటిని నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలి పడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. బాలుడు యువన్ ఆడుకుంటున్న సమయంలో సమీపంలోని ఒక రాతి కట్టడం ఒక్కసారిగా అతడిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని తల్లిదండ్రులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయం తీవ్రంగా ఉండటంతో ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. తమ కళ్ల ముందు ఆడుకోవాల్సిన బిడ్డ.. ఇలా కాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో వారి ఆవేదన చూసి స్థానికులు సైతం చలించిపోయారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com